# గోగ్రహణం

- తనికెళ్ళభరణి

## ఎపిసోడ్ - 1

సూత్రధారుడు, పిల్లలు, కుటుంబ సమస్యలు, ఆడదాని బ్రతుకును గూర్చిన చర్చ.... నాటకం పేరు గోగ్రహణం అని ప్రకటన. డి సాల్వ్.

గోమాతను పులి వదలడం, గోమాత ఇంటికి రావడం, గోమాతను యజమాని చంపడం, తర్వాత జన్మించి ఆడదై పుట్టిందని చెప్పడం, స్త్రీ లక్షణాలు కార్యేషు దాసీ...... ఆడపిల్ల పుట్టిందని ఏడవడం, ఖర్చు గూర్చి బాధ.. డిసాల్వ్.

తండ్రి కూతుర్ని కాలేజి అవసరం లేదని అనడం, తల్లి సమర్థించడం, అన్న వ్యతిరేకించడం, తండ్రి, అన్న రూల్స్ చెప్పడం

బస్టాపు : అబ్బాయిలు అమ్మాయిని ప్రేమించమనడం, అమ్మాయి పెళ్ళి చేసుకోనని అనడం,వాళ్ళందరూ పారిపోవడం, అమ్మాయి చదువు అయిపోయిందని, ఉద్యోగం కోసం వెదుకుతున్నదని చెప్పడం.

ఉద్యోగ ప్రకటన, ఇంటర్వ్యూ...క్లర్కుతో మంగళ వాగ్వాదం, క్లర్క్ పారి పోమనడం, ఆఫీసర్ క్లర్క్‌ను చంపడం

వీధి: - గాంధీ విగ్రహం దగ్గర మందు తాగటం, అమ్మాయి రావటం, అమ్మాయిని రేప్ చేయబోవడం, పోలీసులు రావడం, వాళ్ళను పంపి అమ్మాయిని పంపడం, పెళ్ళి ప్రస్తావన .... డిసాల్వ్!

మాయాబజార్ : అబ్బాయిల వేలం పాట, డాక్టర్ (లక్ష +), ఇంజినీర్ (1.5 +) రైల్వే గుమాస్తా (కట్నం అఖ్ఖర్లేదు రిటైర్డ్) సూత్రధారి వచ్చి, స్త్రీ అస్తిత్వం గూర్చి చెప్పడం మగవాళ్ళూ, పెళ్ళెందుకూ..... దాస్యం''

అమ్మలక్కలు మంగళ పెళ్ళి కాకపోవడం గూర్చి, పాట... ఆదర్శమూర్తి... పెళ్ళి చేసుకోవడం, శోభనం గది, ఆదర్శమూర్తి, మానసికంగా హింసించడం.... కట్నం గూర్చి అడగటం, భార్యను సంవత్సరం అమ్ముతానని అనడం. కట్నం డబ్బు ఇస్తే స్వేచ్ఛనిస్తానని అనడం, రక్షించమని స్త్రీ మొరపెట్టుకోవడం.

సూత్రధారుడు మంగళతో భర్త ఎటువంటి వాడైనా అతనితోనే వుండాలని అనడం, మంగళ స్వేచ్ఛ కావాలని అనడం, సూత్రధారుడు కుదరదని అనడం, గోమాత కన్నీళ్ళు చూసి కరిగే పులులు లేవని అనడం ఆదిశక్తి స్వరూపిణి కావాలని అనడం.

# నవ్వండి! ఇది విషాదం

- పంతం సత్యనాథన్

## ఎపిసోడ్ - 1

జానకి అలంకరించుకుంటూ వుంటుంది. మన్మధరావు ఆభరణాలు తెచ్చి యిస్తాడు. తన స్నేహితుడు రాబోతున్నాడని, అతడు తనను ఎన్నోసార్లు హేళన చేశాడని, అతన్ని అవమానించాలని చెబుతాడు. అతను తనను యెలా అవమానించింది జానకికి చెప్తాడు. అంద విహీనుడైన తనకు మంచి భార్య దొరికినందుకు అతను అసూయపడేలా చేయమని జానకికి చెబుతాడు. విజయ్ వస్తాడు. అతని ముందు జానకి, మన్మధరావులు అన్యోన్యంగా వుంటారు. భార్య లోపలికి వెళ్ళినప్పుడు, భార్య పెద్ద కోటీశ్వరుని కూతురని, తనను ప్రేమించి పెళ్ళి చేసుకుందని చెబుతాడు. తర్వాత లీవ్ పెట్టడానికి మన్మధరావు బయటికి వెళ్తాడు. విజయ్ జానకిని మాటలతో లోబరుచుకొని తనతో వచ్చేయమని అంటాడు. జానకి అతని మొహాన నీళ్ళు కొట్టి అతన్ని తిడుతుంది. యింతలో మన్మధరావు వస్తాడు. అతను తనను లేచి పోదామన్న విషయం మన్మధరావుకి జానకి చెబుతుంది. విజయ్ మన్మధరావును క్షమించమని అడిగి వెళ్ళిపోతాడు. విజయ్ వెళ్ళిన తర్వాత తన భార్యగా నటించినందుకు జానకికి కృతజ్ఞత చెబుతాడు మన్మధరావు. వేశ్య అయిన తనను అంతగా ఆరాధించిన మన్మధరావుని మెచ్చుకొని వెళ్ళిపోతుంది.